MOULIS
సుందర్‌లాల్ నహాతా సమర్పించు
శ్రీ ప్రొడక్షన్స్ వారి
పెళ్ళికూతురు

తెరముందు

కృష్ణ, పద్మశ్రీ రేలంగి, నాగభూషణం,

కృష్ణంరాజు, ప్రభాకరరెడ్డి, రాజబాబు

అల్లు రామలింగయ్య, చంద్రమోహన్

రావి కొండలరావు, జి. యస్. ఆర్. మూర్తి

కాకరాల, చలపతిరావు

జానకి, రాజశ్రీ, గీతాంజలి, విజయనిర్మల (గెస్టు)

ఛాయదేవి, బృందావన్‌చౌదరి, ఉదయలక్ష్మి

టి. జి. కమల, సుబ్బలక్ష్మి (సిస్టర్)

★ ★

నిర్మాత : పి. బాబ్జి

దర్శకత్వం : వి. రామచంద్రరావు B. A. (Hons.)

కథ ★ అది ఒక సుందరమైన పల్లెటూరు. గబ్బిలాల సుబ్బన్న ఆ వూరికితులసివనంలో గంజాయి మొక్కలాంటివాడు. మునసబుగిరీ వెలగబెడు తున్నాడు పై పెచ్చు. ఆడపిల్లలంటే పిచ్చమోజు. లక్ష్మిని పెళ్ళి చేసుకుందామనుకుంటాడు. కాని పార్వతికి నసేమిరా యిష్టముండదు.

తల్లిలేని భూషయ్య కొడుకు సూర్యాన్ని పార్వతి చిన్నప్పటినుంచి కన్నతల్లిలా పెంచింది. పార్వతి కూతురు లక్ష్మి అంటే సూర్యానికి తీరని ప్రేమ అభిమానం. లక్ష్మికి మంచి వరుణ్ణి తీసుకువచ్చి పెళ్ళిచేస్తానని మాటయిస్తాడు సూర్యం. భద్రకాళి తన కొడుకు అంజికి లక్ష్మిని యిచ్చి పెళ్ళిచేయాలని ప్రయత్నిస్తుంది. భర్తపరమయ్య ఎంత నసుగుతున్నా పుట్టినరోజుపండక్కి అందర్ని పిలుస్తుంది. కాంట్రాక్టరు చలపతిరావు కొడుకు మోహన్ ఆ గ్రామానికి వస్తాడు. వాళ్ళుకూడ దూరపుచుట్టమైన భద్రకాళి యింటికి పుట్టింరోజు పండక్కి వస్తారు. మోహన్, లక్ష్మి ఒకర్నొకరు ఆకర్షించుకుంటారు. సూర్యం సంతోషిస్తాడు. మారువేషంలో వచ్చిన స్వాములవార్ని తన భర్త అని గుర్తుపడుతుంది పార్వతి. రహస్యంగా తన భర్తని పార్వతి ఊరుబయట కలుసుకుంటుంది. ఇది సుబ్బన్న పసిగడతాడు. భద్రకాళి లక్ష్మికి అంజిని ఇవ్వాలన్న కోరిక కాస్తా తీరకపోగా లక్ష్మి మోహన్‌ల వివాహనిశ్చయమైంది, సుబ్బన్న భద్రకాళికలిసి పార్వతికుటుంబం మంచిదికాదని చలపతిరావుకినచ్చజెప్పి నమ్మిస్తారు.చలపతిపీటలమీదపెళ్ళిఆపుచేస్తాడు.

సూర్యం పట్నంవెళ్ళి పెళ్ళిళ్ళపేరయ్య సాయంతో నిత్యానందం అనే లక్షాధికారిని, అతని తల్లిని పెళ్ళిచూపులకి తీసుకు వస్తాడు. కాని పెళ్లికొడుకు పచ్చితాగుబోతుఅని తెలుసుకొని రాజు వాళ్ళని చావబాదుతాడు. సుబ్బన్న ఆనందంతో వాళ్ళని బండె క్కించి సాగనంపుతాడు. రాజు పెళ్ళిళ్ళు ఆగిపోడానికి కారణం తనేనని పోలీసులకి దొరికిపోయి నిజం బయటపెడతానంటాడు. పార్వతి రాజుదగ్గర ప్రమాణం తీసుకుంటుంది. సూర్యం మళ్ళీపట్నంవెళ్ళి తన బాల్యస్నేహితుడు కుమార్‌ని కలుసుకుంటాడు. పెళ్ళికి ఒప్పిస్తాడు. తను కుమార్ చెల్లెలైన అంధురాలు కల్యాణిని పెళ్ళి చేసుకుంటానంటాడు. పెద్ద ఊరేగింపుతో పెళ్ళి కుదురు తుంది. సరిగ్గా తాళికట్టబోయే సమయానికి పోలీసులు కుమార్‌ని అరెస్టు చేస్తారు. ఇదంతా మొదట మోహన్ పెళ్ళిపీటల మీంచి వెళ్ళిపోవడంవల్లనే వచ్చిందని కోపంతో మోహన్ని చంపేస్తానంటూ సూర్యం బయల్దేరతాడు. మోహన్ని ఒప్పిస్తాడు. ఇద్దర్నీ హోల్లో తుపాకితో ఎదిరిస్తాడు చలపతిరావు. ఇంతలో అక్కడికి వచ్చిన రాజు నిజం బయటపెడ్తాడు. చలపతిరావు పశ్చాత్తాపపడి పెళ్లికి అంగీకరిస్తాడు. రాజుకోసం పోలీసులు చుట్టుముడతారు. పారిపోతున్న రాజుని కాలుస్తారు. అద్భుతమైన ధైర్యసాహసాలతో సూర్యం దెబ్బతగిలిన రాజుని భుజాలమీద వేసుకుని ఇంటికి చేరుస్తాడు.

మోహన్‌కి లక్ష్మికి పెళ్ళయిపోయింది. కొన ప్రాణంతోవున్న రాజు కూతుర్ని అల్లుణ్ని ఆశీర్వదిస్తాడు. పార్వతి సుమంగళిగా రాజు వడిలో మరణిస్తుంది. రాజు ఆమెను అనుసరిస్తాడు.

— పాటలు —

పాట నెం. 1 రచన : శ్రీ ఆరుద్ర

పాడినవారు : బాలసుబ్రమణ్యం, ఎల్. ఆర్. ఈశ్వరి
పిఠాపురం నాగేశ్వరరావు

వెర్రిమొర్రి వెంగళప్ప పుట్టినరోజంట
వీడు ఆడిందల్లా ఆట
వీడు పాడిందల్లా పాట
వింత చూడాలంటే వెయ్యికళ్ళు కావాలట

తాజ : బువ్వ కలిపి తినడానికి బుద్ధి ఎందుకంట
బుద్ధి ఎక్కువైన కొలది బోలెడంత తంటా
కృష్ణ: తినమంటె అయ్యగారు తిమ్మరాజట
పనిచెబితె బాబుగారు పోతురాజట
వీడిముందు ఎవరైన బలాదూరట ॥వెర్రిమొర్రి॥

తోకఒకటి లేదుగాని ఆంజనేయుడే
తొండమొకటి లేదుగాని బొజ్జగణపతే
కోకకట్టి వదిలిపెడితె కులుకులాడియే
కొమ్ములొచ్చి కుమ్మబోతే కోడెదూడయె
సోగ్గాడి ప్రతాపాలు సోడాపొంగులు ॥వెర్రిమొర్రి॥

కన్ననాడు వీళ్ళమ్మకు పుడియనెప్పులే
లోకానికి నాటినుండి ముప్పుతిప్పలే
వసుదేవుడు వీడకాళ్ళు పట్టుకున్నాడ్రోయ్
ఆ దేవుడు నెత్తినోరు మొత్తుకున్నాడ్రోయ్
ఇట్టివాడు మరిమరి పుట్టబోడట ॥వెర్రిమొర్రి॥

పాట నెం. 2 రచన : శ్రీ దాశరథి

పాడినవారు : శ్రీమతి సుశీల

రాముని రూపమె మోహనము
శ్రీరాముని రూపమె మోహనము
రఘురాముని ధ్యానమె జీవనము
రాజారాముని నామమె పావనము
కల్యాణం తిలకం మెరిసే కల్యాణరామా
లోకానికి ప్రేమను చాటిన సీతారామా
రామరాజ్యమే భువిలో నిలిపిన రాజారామా
శృంగారం పొంగిపొరలే సుందరరామా ॥రాముని॥

దైవముగా తల్లిని కొలచిన కౌసలరామా
తండ్రికొరకు రాజ్యంవీడిన దశరథ రామా

శత్రువుల గుండెలు చెండిన కోదండరామా
విజయంతో విశ్వమునేలిన శ్రీ జయరామా ॥రాముని॥
గుండెలలోని కోవెలలోన
నిండుగ నిలచిన శ్రీరామా
శివకేశవుల బేధములేక
భువిలో వెలసిన శివరామా
రామజయం శ్రీరామ జయం
రాముని నమ్మితె లేదుభయం
రామజయం శ్రీరామ జయం
రామనామమే మనకభయం
రాం...రాం...రాం.........

పాట నెం. 3 రచన : శ్రీ సి. నారాయణరెడ్డి

పాడినవారు : శ్రీమతి సుశీల

చక్కనిపిల్ల
పక్కనవుంది
గడుసరివని సొగసరివని కన్నువేసేనోయ్!
గట్టుకాడ
చెట్టునీడ
చేయిచేయి కలపమంటె చిరాకెందుకోయ్ ॥చక్కనిపిల్ల॥
వయసే ఉయ్యాలరా !
కలిసే ఊగాలిరా
ఎందుకు బిడియాలు అందుకోరా।
నందె మునురుతుంది, నా అందె మోగుతుంది।
సంపంగి గుబురు గుబులురేపుతుంది ॥చక్కనిపిల్ల॥
పందిరి వేయిస్తాను
పల్లకి ఎక్కిస్తాను
పెళ్ళికి నీ జేజెమ్మను పిలిపిస్తాను
మూడుముళ్లువేస్తే, నా ముద్దులు చెల్లిస్తే
ప్రతిఏటా ఒక వరాల పాపనిస్తాను ॥చక్కనిపిల్ల॥

పాట నెం. 4 రచన : శ్రీ గుతజాత

పాడినవారు : శ్రీమతి సుశీల సంకలిన : శ్రీ అరుద్ర

మేలిమి బంగరు మెలతల్లారా
ఆటలపాటల పేటికలారా
అమ్మలగన్న అమ్మల్లారా
విన్నారమ్మా ఈ కధను
కొండలనడుమ కోనొకటున్నది
కోనకి నడుమ కొలనొకటుంది
కొలను గట్టున కోవెల లోపల

వెలసెను బంగరు దుర్గమ్మ
ఆ దుర్గమ్మ వెలసిన గ్రామంలోనే పుణ్యాలరాశిగా
పుట్టినదొక పుత్తడిబొమ్మ పూర్ణమ్మ॥ ఆ చిన్నది
జన్మను యిచ్చిన తల్లీదండ్రీ
నెవరూ న్యాయం విడనాడి
పుత్తడి బొమ్మను పూర్ణమ్మను ఒక
ముదుసలి మొగుడికి ముడివేసిరి
కొన్నాళ్ళకు పతిగొని పోవచ్చెను
పుత్తడి బొమ్మను పూరమ్మను
పెనిమిటి గాంచగ బాసెను నవ్వులు
పుత్తడి బొమ్మ పూర్ణమ్మకు
పెద్దల కష్టుడు మొక్కెను పూర్ణమ్మ
తల్లీ దండ్రీ దీవించిరి
దీవెన లింటూ పక్కన నవ్వెను
పుత్తడిబొమ్మ పూర్ణమ్మ
చిన్నల నందర కౌగిట చేర్చుకొని
కంటన పెట్టెను కన్నీరు
కన్నులు తుడుచుకు దుర్గను కొలవను
ఒంటిగ పోయెను పూర్ణమ్మ ॥మేలిమి॥
ఆవులు పెయ్యెలు మందలు జేరెను
పిట్టలు చెట్లను గుమిగూడెను
మింటను చుక్కలు మెరయుచు పొడచెను
ఇంటికి పూర్ణమ్మ రాదాయె
చీకటి నిండెను కొండల కోనల
మేతకు మెకములు మెసలజనె
కోవెల లోపల మనమై దీపము
దుర్గను చేరెను పూర్ణమ్మ
దుర్గను చేరెను పూర్ణమ్మ
దుర్గను చేరెను పూర్ణమ్మ

పాట నెం. 5 రచన ; శ్రీ కొసరాజు

పాడినవారు : శ్రీ బాలసుబ్రహ్మణ్యం
శ్రీ మాధవపెద్ది సత్యం

ఆ రంగనాధుని పూలరధ మెళ్ళవారిలోమా
ఊరేగింపొస్తుంది-ఊరేగింపొస్తుంది
ఊరు వాడంత గుమ్మెత్త
ఊరేగింపొస్తుంది
ముత్యాల పందిట్లో
లక్ష్మీ కల్యాణం
బలే రత్నాల లోగిట్లో
లక్ష్మీ కల్యాణం

కాలం కలిసొస్తే ఏ
గాడిద అడ్డంపడ్డా
కల్యాణం ఆగదురా
వెఱ్రి కుంకలారా
ఓరీ వెఱ్రికుంకల్లారా
చూసిపోండిరా
ముసుగువేసుకోండిరా
పెద్దమనుష్యులకు తియ్యని
లడ్డు పాయసముంది
ఊదుకుబోతులకు బైటా
విసళ్ళలో ఎంగిలుంది
ఏరి తినంది - ఆకలి
తీర్చుకొనండి ॥ఊరునాడంత॥
క్షీరసాగరమందు
శ్రీదేవితోగూడ
పెద్దమ్మ పుట్టినట్లు
భూమికవతరించారు

చుప్పనాతులూ
గయ్యాళిగంపలూ ॥ఊరునాడంత॥
అమ్మలార కొమ్మలార
పాడు దిష్టిబొమ్మలార
మగరాయుళ్ళ ఊరక
మాటలు దులిపేస్తారు
కల్లలాడారూ పాపం
కట్టుకున్నారూ
ఆడపిల్లపై ఎవరు
అపనిందలు వేసినా
కళ్ళురెండు పోతాయా
మాటలు పడిపోతాయా
తప్పకుండ నిజమని మీవేమైనా చెబుతారు
మహాతల్లుల్లారా
నోరుమూయండి
బుద్ధికలిగి వుండండి ! ॥ఊరునాడతం॥

తెర వెనుక

మూలకథ : లక్ష్మీ కల్యాణం (తమిళం)
మాటలు : భమిడిపాటి రాధాకృష్ణ
పాటలు : కొసరాజు, ఆరుద్ర, దాశరధి, సి. నారాయణరెడ్డి, అప్పలాచారి
సంగీతం : కోదండపాణి
సహాయకుడు : నాగరాజన్
నేపధ్యం : సుశీల, ఎల్. ఆర్. ఈశ్వరి, బాలసుబ్రమణ్యం, మాధవపెద్ది, పిఠాపురం
సౌండ్ రికార్డిస్టు : హరనాద్ కె,
సహాయకులు : గణేష్, శివానందం
రికార్డింగ్ & రీరికార్డింగ్ : వి. శివరామ్, B. A., B. Sc.
నృత్యం : చిన్ని, సంపత్
సహాయకులు : ప్రేమ, భరణి, రాజన్
దుస్తులు : వి. యస్. గాంధి
సహాయకులు : బాబూరావు, వెంకట్రావు, సూర్యారావు
మేకప్ : పోతురాజు, మాధవరావు శివరాం, నరసింహులు
సహాయకులు : కుప్పుస్వామి, ధర్మారావు, శ్రీధర్
సెల్స్ : యం. సత్యం (జైహింద్ స్టూడియో)
పబ్లిసిటి : గంగాధర్
ప్రెస్ పబ్లిసిటి : మౌలీస్
ప్రెస్ రిలేషన్ : పిక్‌న్యూస్
స్టూడియో : వాహిని
లేబరేటరీ : విజయా లేబరేటరీ
ప్రోగ్రామ్స్ : ప్రకాశరావు, త్యాగరాజు, సుందరమ్
ఎలక్ట్రిషియన్ : శంకర్
(సినీయిక్ ఎఫెక్ట్సు) మౌల్డింగ్ : ఆర్. జయరాంరెడ్డి
కళ : ఎస్. కృష్ణారావు
సహాయకుడు : వెంకట్రావు
కూర్పు : ఎన్. యస్. ప్రకాశం
సహాయకుడు : డి. వెంకటరత్నం
ఛాయాగ్రహణం : వి. యస్. ఆర్. స్వామి
సహాయకులు : దేవరాజ్
ప్రొడక్షన్ మేనేజరు : ఎమ్. వి. సుబ్బారావు
ఆఫీసు మేనేజరు : మణి
ప్రొడక్షన్ సహాయకులు : మస్తాన్, నారాయణ, రామస్వామి, పళని
అసోసియేట్ డైరెక్టర్ : ఓ. యస్. ఆర్. ఆంజనేయులు
అసిస్టెంటు డైరెక్టర్సు : నండూరి గోపాల్, డి. వి. ప్రసాదరావు, ప్రభాకర్

శ్రీ పద్మనాభ, విజయవాడ-3.